# శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ

### రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**26-03-2026 నుండి 01-04-2026**

**గత రెండు రోజుల వాతావరణం**

- రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం పొడిగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 34°C - 35°C గాను, కనిష్ట ఉష్ణోగ్రతలు 22°C - 23°C గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

- గరిష్ట ఉష్ణోగ్రత: 36°C – 38°C
- కనిష్ట ఉష్ణోగ్రత: 23°C – 25°C
- పగటిపూట వేడి, రాత్రివేళ చలిగా ఉండే ప్రస్తుత పరిస్థితులు కూరగాయల పంటల పెరుగుదలకు అనుకూలించినప్పటికీ, రసం పీల్చే పురుగులు మరియు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది.

**వాతావరణ ఆధారిత కూరగాయల పంటల సూచనలు**

**సాధారణ యాజమాన్య పద్ధతులు**

- మార్చి చివరలో వచ్చే ముందస్తు రుతుపవన ఉరుములు లేదా గాలివానల పట్ల అప్రమత్తంగా ఉండి, పంటలను గాలి మరియు వడగళ్ళ నుండి రక్షించుకోవాలి.
- నర్సరీలు మరియు సున్నితమైన పంటల పై 50% షేడ్ నెట్లు అమర్చి ఎండ తీవ్రతను తగ్గించాలి. భూమిలో తేమను కాపాడటానికి తెల్లవారుజామున లేదా సాయంత్రం వేళల్లో తక్కువ విరామంతో నీటి తడులు ఇవ్వాలి.
- నీటి పొదుపు కోసం డ్రిప్ ఇరిగేషన్ మరియు తేమను నిలిపి ఉంచడానికి మల్చింగ్ (ఎండుటాకులు లేదా ప్లాస్టిక్) వాడాలి.
- తెగుళ్ళు మరియు పురుగుల నివారణకు లోతు దుక్కులు చేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
- కలుపు నివారణ మరియు మట్టిని ఎగదోయడం వంటి పనులు చేపట్టాలి. వేడి మరియు గాలి తీవ్రతను తట్టుకోవడానికి ప్రతి ఐదు వరుసల కూరగాయల పంట తర్వాత మొక్కజొన్నను సరిహద్దు పంటగా వేసుకోవాలి.

**పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం**

- రసం పీల్చే పురుగులు - తెల్లదోమ మరియు నల్ల తామర పురుగుల ఉధృతిని గమనించడానికి ఎకరాకు 20 పసుపు మరియు 20 నీలిరంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.

- **టమాటా, వంగ, మిర్చి - అఫిడ్స్ (పేనుబంక) మరియు తెల్లదోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ నీటిని కలిపి పిచికారీ చేయాలి.**

- **నల్ల తామర పురుగులు - వీటి నివారణకు స్పినెటోరమ్ @ 1.0 మి.లీ/లీ లేదా బవేరియా బాసియానా @ 5 గ్రా/లీ చొప్పున వాడాలి.**

- **కాయ తొలుచు పురుగు మరియు ఆకుమచ్చ పురుగు - ఫ్లూబెండియమైడ్ + థయాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ చొప్పున పిచికారీ చేయాలి.**

- **మొజాయిక్ వైరస్ తెగులు - బెండ మరియు తీగ జాతి (దోస, సొరకాయ, బీరకాయ, కాకరకాయ) పంటల్లో వైరస్‌ను వ్యాప్తి చేసే దోమల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ/లీ లేదా ఎసిటామిప్రిడ్ 20 SP @ 0.3 గ్రా/లీ వాడాలి.**

- **తుప్పు తెగులు (Rust) - చిక్కుడు జాతి (చిక్కుడు, గోరు చిక్కుడు , ఫ్రెంచి బీన్స్, అలసందలు) పంటల్లో దీని నివారణకు హెక్సాకోనజోల్ 5EC@1 మి.లీ/లీ లేదా టెబుకోనజోల్ 25 EC @ 1 మి.లీ/లీ పిచికారీ చేయాలి.**

- **మిర్చి - పూర్తి ఎర్రగా పండిన దశలో మాత్రమే కోత చేయాలి – మంచి రంగు, నాణ్యత మరియు ఎక్కువ డ్రై రికవరీ కోసం కోతకు ముందు 7–10 రోజులు నీరు పెట్టడం ఆపాలి – కాయలలో పొడి పదార్థం పెరిగి ఎండబెట్టడం సులభమవుతుంది. పై కోత చేసిన కాయలను రోగ గస్త్ర కాయల నుండి వేరు చేసి టార్పాలిన్ షీట్ లేదా సిమెంట్ నేల పై 8–10% తేమ వచ్చే వరకు ఎండబెట్టాలి.**
- **బంగాళదుంప - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ (రకాలుగా విభజించడం) చేయండి పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.**

**పండ్లు**

- **మామిడి - పండు అభివృద్ధి దశ (గుడ్డుదశలో), చెట్టు కాండం నుండి 1 మీటరు దూరంలో బిందు సేద్యం ద్వారా 4 గంటల పాటు నీటిని అందించాలి .పాదుల ద్వారా నీటి పారుదల ఉన్న తోటల విషయంలో 15 రోజుల వ్యవధికి ఒకసారి తడులను అందించాలి. తామర పురుగులు వంటి రసం పీల్చే పురుగుల వ్యాప్తి ఉన్నప్పుడు, లీటరు నీటికి 0.5 గ్రాముల చొప్పున థియామెథాక్సామ్లే లీటరు నీటికి 2 మిల్లీ లీటర్ల చొప్పున ఫిప్రోనిల్ మందును పిచికారీ చేయాలి. కాయల పైన పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్) మచ్చల వ్యాప్తిని నియంత్రించడానికి లీటరుకు 2 గ్రాముల చొప్పున SAAF పిచికారీ చేయాలి. తామర పురుగులను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 10 చొప్పున నీలి రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి. గుడ్డు పరిమాణంలో ఉన్న పండ్లను పురుగులు, వ్యాధుల వ్యాప్తి మరియు అకాల వర్షాల నుండి రక్షించడానికి పండ్ల రక్షణ సంచులతో (fruit bags) తొడగలి. సంచులను పండు కాడ చివర నుండి 2-3 సెంటీ మీటర్ల ఎత్తులో కట్టాలి.**

- **నిమ్మ మరియు బత్తాయి** – నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ చక్కగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి. కాయ పెరుగుదలను మెరుగుపరచడానికి సిట్రస్స్పెషల్‌ను 5g/l నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నిమ్మ మరియు బత్తాయిలో లీఫ్మైనర్/పాముపొడని యంత్రించడానికి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 ml/l నీటిలో కలిపి పిచికారీ చేయాలి

- **నేరేడు** - చెట్లు పూత పూయడానికి, మొగ్గలు రావడానికి మరియు కాయలు అభివృద్ధి చెందడానికి ఫిబ్రవరి నుండి మార్చి వరకు నీటి తడులు ఇవ్వడం నిలిపివేయాలి. చెట్టు మొదళ్లలో మల్చింగ్ (ఎండు గడ్డి లేదా ఆకులతో కప్పడం) చేయాలి. దీనివల్ల నేలలో ఉన్న తేమ ఆవిరి కాకుండా నిల్వ ఉంటుంది.

- **రేగు** - పాతబడిన మరియు కాయలు కాయని కొమ్మలను (Annual Pruning) తొలగించాలి. కత్తిరింపులు చేయడం వల్ల వ్యాధులు తగ్గుతాయి మరియు పండ్ల నాణ్యత పెరుగుతుంది.

- **వాక్కాయ** - మార్చి నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, కొత్తగా నాటిన మొక్కలకు మరియు పూత దశలో ఉన్న చెట్లకు క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి.

- **ద్రాక్ష**

  - పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ద్రాక్ష నాణ్యత దెబ్బతినకుండా ఉండాలంటే, టేబుల్ గ్రేప్స్ (తినే ద్రాక్ష) కోతను మార్చి నెలాఖరు లోపు పూర్తి చేయాలి.

  - ఉష్ణోగ్రతలు 37°C – 38°C కి చేరుకున్నప్పుడు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి, రోజుకు ఎకరాకు 10,000 నుండి 13,000 లీటర్ల చొప్పున డ్రిప్ ద్వారా తక్కువ మోతాదులో నీటి తడులు ఇవ్వాలి. బెర్రీలు పగలకుండా మరియు చక్కెర శాతం (Sugar accumulation) పెరగడానికి భూమిలో ఎప్పుడూ 'వాప్సా' (మితమైన తేమ) ఉండేలా చూసుకోవాలి.

  - తామర పురుగులు మరియు పేనుబంక నివారణకు స్పినోసాడ్ 45 SC @ 0.3 మి.లీ/లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ @ 0.4 గ్రా/లీ నీటిని కలిపి పిచికారీ చేయాలి.

  - డౌనీ మిల్డ్యూ మరియు తుప్పు తెగులు నుండి రక్షణ కోసం ఎకరాకు 600 గ్రాముల ప్రోపినెబ్ 70% WP ను నివారణగా వాడాలి లేదా సమగ్ర రక్షణ కోసం థియోఫానేట్ మిథైల్ 70% WP అనే సిస్టమిక్ ఫంజిసైడ్‌ను ఉపయోగించాలి.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **అలొవెరా** - అవసరాన్ని బట్టి నీటిపారుదల కొనసాగించాలి. వారం రోజుల తర్వాత పంట కోతకు సిద్ధంగా ఉంచాలి.
- **అశ్వగంధ** - విత్తే ముందు విత్తనాలను థైరమ్ (Thiram) లేదా డైథేన్ - 45 (Dithane-45) మందులతో 3 గ్రా/కిలో విత్తనం మోతాదులో శుద్ధి చేయాలి.
- **లెమన్‌గ్రాస్** - పంట సరైన దశలో సాయంత్రం సమయంలో కోయాలి. కోసిన తర్వాత గడ్డిని నీడలో 1–2 రోజులు ఎండబెట్టాలి. ఆ తరువాత ఎసెన్షియల్ ఆయిల్ తీసేందుకు డిస్టిలేషన్ చేయాలి.
- **జెరానియం** - అవసరాన్ని బట్టి నీటిపారుదల అందించి, కలుపు నివారణ మరియు అవసరమైన మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- **పుదీనా** - సరైన పరిపక్వ దశలో బహుళ కోత (మల్టీకట్) పద్ధతిని అనుసరించాలి.
- **తులసి** - నాటుకు 15–20 రోజుల ముందు నర్సరీలో ఉన్న మొక్కలకు 2% యూరియా ద్రావణం స్ప్రే చేయడం వల్ల ఆరోగ్యకరమైన మొక్కలు లభిస్తాయి. అనంతరం ప్రధాన పొలంలోకి నాటుకోవాలి/ (ట్రాన్స్‌ప్లాంటింగ్) చేయాలి.
- **ఆయిల్ పామ్** - పెరిగిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160 – 200 లీటర్ల నీరు ఇవ్వాలి, దీంతో మట్టి తేమ బాగా ఉంటుంది. పరిపక్వ తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5 కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్ 240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
- **వాము** - రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **ధనియాలు** - చలికాలం చివరలో విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి. పంట ఏపుగా పెరగడానికి పొలంలో ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేసి శుభ్రంగా ఉంచండి. రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచాలి.
- **మెంతులు** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. పంట పక్వదశకు చేరుకున్నప్పుడు కోతను ప్రారంభించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.

## పూలు

- **గులాబి:** గులాబి పూలను దూర ప్రాంత మార్కెట్‌కి అయితే మొగ్గగా ఉన్నప్పుడు తెంపాలి. దగ్గరి మార్కెట్‌కి అయితే పువ్వు పై ఒక్క వరుస రేకులు విచ్చుకున్నప్పుడు తెంపాలి. ఎండు కొమ్మలను కత్తిరించిన తరువాత ఆ కత్తిరించిన కొమ్మ కొనలకు కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూయాలి.
- **మల్లె:** మల్లెలో నేల స్వభావన్ని బట్టి ఒక వారానికి 2-3 సార్లు నీటి తడులు ఇవ్వాలి.  మల్లెలో వచ్చే ఎర్రనల్లి నివారణకు, లీటరు నీటికి 0.75 మి.లీ. అబామెక్టిన్ 1.9% EC లేదా 2.0 మి.లీ. ప్రొపర్గైట్ 57% EC చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- **చామంతి:** కోత పూర్తయిన చామంతి తోటలో, కొత్త పిలకలు (పక్క కొమ్మలు) పెరగడాన్ని ప్రోత్సహించడానికి మొక్కలను 10-15 cm నేల మట్టానికి పైన ఉంచి కత్తిరించాలి. ఆ తరువాత ఒక ఎకరానికి 36 కిలోల యూరియాను మొక్క మొదలు వద్ద వేయాలి లేదా పిచికారి చేయాలి.